



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 1 ఆగస్టు 2025 పేజీలు 11

# కులగణనలో తెలంగాణ రోల్ మోడల్

- సుపరిపాలన కోసం స్థానిక ఎన్నికల్లో గెలవాలి
- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్
- ప్రజల సంక్షేమం కోసమే పాదయాత్ర
- బీసీల రిజర్వేషన్ బిల్లు కేంద్రానికి పంపితే బిజెపి మోసం చేస్తుంది ...
- బీసీ బిల్లు అమలు కోసం చలో ఢిల్లీ కార్యక్రమం
- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్...
- పరిగి నుంచి జనహిత పాదయాత్ర షురూ...



**పరిగి,మేజర్ న్యూస్ ( జూలై 31):** కులగణన చేపట్టి దేశానికి రూల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కులగణన చేపట్టి బిల్లును పార్ల మెంటుకు పంపిస్తే బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆగస్టు 6 తేదీన డిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేయనున్నట్లు పేర్కొన్నారు. న్యాయం కోసం మేము పోరాటం చేస్తున్నాం మీ అందరి మద్దతు ఇవ్వాలని కోరారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రతినిధులను గెలిపించాలని కోరారు. పిసిసి నిర్ణయం మేరకు అన్ని ప్రాంతాల్లో జనహిత పాదయాత్ర చేపట్టాలని సూచించిందని ప్రజల మద్యకు వెళ్ళి ప్రజల మాటలు విని తెలుసుకోవాలని ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు.

★ **ప్రజల సంక్షేమం కోసమే పాదయాత్ర..**

★ **టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

ప్రజల సంక్షేమం కోసం పథకాల అమలు క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికే ఈ జనహిత పాదయాత్ర చేపట్టినట్లు టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తారన్నారు. మిగతా 3లో

## చేవెళ్లలో మీనాక్షి నటరాజన్‌కు
# ఘనస్వాగతం

–భీంభరత్ ఆధ్వర్యంలో మీనాక్షినటరాజన్‌కు గజమాలతో సన్మానం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 31) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా పరిగి వెళ్తున్న సందర్భంగా గురువారం చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్‌లకు గజమాల వేసి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా డా.బీఆర్ అంబేద్కర్, దివంగతనేత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితో పాటు ప్రభుత్వ ఛీప్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివాసేనారెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యానారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు జ్యోతిభీంభరత్, చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, నియోజకవర్గం మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి చాన్‌పాషా, మండల కార్యదర్శి ఖదీర్, నాయకులు భార్గవ్‌రామ్, బండారి శ్రీకాంత్‌రెడ్డి, హరీశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీసీలు రాజ్యాధికారం దిశగా పోరాటం సాగించాలి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 31) :** బీసీలందరు ఐక్యమై రాజ్యాధికారం దక్కించుకునే విధంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధిలోని జేకే కన్వేషన్ హాల్లో బీసి పోలిటికల్ జేఏసి కమిటీ ఛైర్మన్ సుధాగాని హరిశంకర్ గౌడ్ అధ్యక్షతన గురువారం జరిగిన బీసి రిజర్వేషన్ సాధన సదస్సులో ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న పాల్గొని మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో బీసీలకు రావాల్సిన వాటాపై తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయని, బీసీ ఉద్యమం ఉవ్వెత్తుల ఎగిసిపడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పేరుతో రాజకీయ డ్రామా అడుతున్నారని మండిపడ్డారు. మిగతా 2లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు
# త్వరగా పూర్తి చేయాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతనిధి, మేజర్ న్యూస్ (జులై 31): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మిగతా 3లో

## ముఖ్యమంత్రి సహాయ నిధితో పేద ప్రజలకు
# ఎంతో మేలు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 31) : ముఖ్యమంత్రి సహాయానిధి పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణీ చేశారు. మిగతా 2లో

# ఎమ్మెల్యే కసిరెడ్డి చొరవతో ప్రారంభమైన నల్లవారిపల్లి బిటి రోడ్డు నిర్మాణం

- యేండ్ల కాలంగా గోతులు, బురదమయంగా మారే మట్టిరోడ్డుతో గ్రామస్థులంతా ఇబ్బందులు పడ్డారు
- ఇబ్బందులు గుర్తించి బిటి నిర్మాణానికి చొరవచూపిన ఎమ్మెల్యేకు గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు
- బిటిరోడ్డు నిర్మాణం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు బాలగోని రమేష్‌గౌడ్



ఎమ్మెల్యే చొరవతో నల్లవారిపల్లి రోడ్డులో బిటి నిర్మాణానికి కంకరపరుస్తున్న దృశ్యం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 31): సరైన రోడ్డువసతి లేక యేండ్ల కాలంగా గోతులమయంగా మారిన మాడ్గుల మండలం నల్లవారిపల్లి గ్రామ రహదారి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో బిటిగా మారుతుండడంతో ఆ గ్రామస్థులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం అవురుపల్లి నుండి నల్లవారిపల్లి గ్రామానికి, అదే విధంగా నల్లవారిపల్లి నుండి ఆమనగల్లు – మాడ్గుల రోడ్డు వరకు బిటి రోడ్డు మంజూరైనప్పటికి అప్పటి ప్రజాప్రతినిధుల ఉదాసీనతో, లేక నిధుల లేమియో తెలియదు కాని బిటిరోడ్డు మంజూరైనప్పటికి ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. ప్రధానంగా వర్షాకాలంలో గోతులు, బురదమయంగా మారే ఈ రహదారిపై రాకపోకలు సాగించే మహేశ్వరం ఆర్టీసి డిపో బస్సులు నల్లవారిపల్లికి రాకుండ అవురుపల్లి మీదుగా మాడ్గుల, ఇటు ఆమనగల్లుకు రాకపోకలు సాగించేవి. దీంతో ఈ గ్రామస్థులు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్ళాలన్నా, విద్యార్థులు ఆమనగల్లు, అటు మాడ్గుల, హైదారబాద్ వంటి ప్రాంతాలలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళాలన్నా తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ క్రమంలో తమ గ్రామానికి బిటిరోడ్డును నిర్మించాలని ఇటీవల స్థానికులు ఎమ్మెల్యే కసిరెడ్డికి విన్నపించడంతో స్పందించిన ఆయన ప్రత్యేక చొరవచూపి బిటిరోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు యువజన కాంగ్రెస్ నల్లవారిపల్లి గ్రామాధ్యక్షులు బాలగోని రమేష్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు అవురుపల్లి నుండి నల్లవారిపల్లి, నల్లవారిపల్లి నుండి మాడ్గుల రహదారి వరకు బిటి నిర్మాణానికి సంబంధించి గురువారం రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ మట్టిరోడ్డుపై కంకర పర్చి చదునుచేయిస్తుండడంతో తమ ఇబ్బందులు తీరిపోతున్నట్లు ఆ గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక చొరవచూపిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### గోతులమయమైన మట్టిరోడ్డుతో ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించాం



**బాలగోని రమేష్‌గౌడ్ – యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు**

గోతులమయంగా మారిన నల్లవారిపల్లి రోడ్డును బిటిగా మార్చేలా చూడాలని మా గ్రామస్థులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించడంతో స్పందించిన ఆయన ప్రత్యేక చొరవ చూపి బిటి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. బిటి రోడ్డు నిర్మాణానికి కంకర పరుస్తుండడంతో నల్లవారిపల్లి గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కసిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### బిటిరోడ్డు లేక మట్టిరోడ్డుపై దశాబ్ధాల కాలంగా ఇబ్బందులు పడ్డాం

**బి. మహేష్‌గౌడ్ – నల్లవారిపల్లి**



నల్లవారిపల్లి గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక దశాబ్ధాల కాలంగా గోతులే ఏర్పడి, వర్షాకాలంలో బురదమయంగా మారే మట్టిరోడ్డుపై కాలినడకన వెళ్ళే రైతులు, మహిళలే కాకుండ, వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగించారు. తమ గ్రామానికి బిటిరోడ్డు నిర్మించాలని యేండ్ల కాలంగా కోరుతున్నా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి మా గ్రామ రహదారిని బిటిగా మార్చేలు చర్యలు చేపట్టడం హర్షణీయం.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 31) తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, ఫుడ్ కమిషన్ సభ్యులతో కలిసి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ్ కిషన్ రావు ను హైదరాబాద్ లోని సచివాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫుడ్ కమిషన్ కు సంబంధించి పలు విషయాలపై చర్చించినట్లు గోలి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, గోవర్ధన్, జ్యోతి తదితరులు ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గుతుంది :నార్సింగి మున్సిపల్ కమిషనర్



గండిపేట్ మేజర్ న్యూస్ (జులై 31) ఉద్యోగులు పని ఒత్తిడి కారణంగా మానసికంగా కృంగిపోతుంటారు అని అప్పుడప్పుడు క్రీడా పోటీల్లో పాల్గొనడం వలన మానసిక ఒత్తిడి తగ్గి మరింత ఉత్సాహంతో పనిచేస్తారని నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ లో పనిచేస్తున్న అన్ని విభాగాల అధికారులు సిబ్బంది కలిసి గురువారం వట్టినాగులపల్లి లోని అర్బన్ క్రికెట్ ప్లే గ్రౌండ్ లో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడరు. ఉద్యోగస్తులు పని ఒత్తిడి కారణంగా మానసిక క్షోభకు గురవుతుంటారన్నారు. క్రీడా పోటీలో పాల్గొనడం వలన ఒత్తిడి తగ్గి మరింత ఉత్సాహంతో పనిచేస్తారని ఉద్ఘాటించారు. నాలుగు టీమ్లకు గా ఉద్యోగస్తులు విడిపోయి పోటీలో పాల్గొన్నారు. చివరగా మేనేజర్ నాగేంద్రబాబు యొక్క టీము విజయం సాధించిందని ఉద్యోగస్తులు వెల్లడించారు. డి ఈ నరేష్ టీము రన్నర్ గా నిలిచారన్నారు. గెలుపొందిన టీంకు కమిషనర్ అభినందనలు తెలిపి కప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంధం గూడలో ఎస్‌టిపి కేంద్రాన్ని అడ్డుకోవాలని మాజీ మంత్రికి వినతి



గండిపేట్ మేజర్ న్యూస్ (జూలై 31)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ ప్రాంతానికి చెందిన కేకే నగర్ ఫేస్ 2,విఘ్నేశ్వర కాలనీ,బృందావన్ కాలనీ,రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీల నివాసాల మధ్యలో ఏర్పాటు చేస్తున్న మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్ టి పి) పనులను అడ్డుకోవాలని బి జె ఎం సి బిఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోల్ల నాగరాజ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు గంధం గూడ పరిసర కాలనీవాసులు మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు జరగకుండా అడ్డుకోవాలని సబిత ఇంద్రారెడ్డిని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే పనులను చేపడితే సహించేది లేదని మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి అధికారులను ఉద్దేశించి హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ గంధం గూడ పరిసర కాలనీవాసులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రావులకోళ్ల నాగరాజ్ మాట్లాడుతూ. వేలాది మంది ప్రజలు నివసించే ప్రాంతంలో ఎస్ టి పి కేంద్రాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు? ప్రజల ఆరోగ్యాలతో ప్రభుత్వ చెలగాటమాడుతుందని మండిపడ్డారు.ఎస్ టి పి కేంద్రాన్ని వేరే ప్రాంతానికి వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాముడు యాదవ్, సత్యనారాయణ, సుధీర్, నవీన్, రత్నాకర్, మధుసూదన్, కుమార్, సత్యనారాయణ ,నరేష్, వెంకట్ గౌడ్ ,రంజిత్, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 31) ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకురావాలని మాజీ సర్పంచ్ పెంటమ్మ అన్నారు. మండలంలోని శెట్టిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం ఆమె విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేసి, గ్రామాలలోని చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించెల ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఆమె సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, మాడుగుల శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## బీసీలు రాజ్యాధికారం దిశగా పోరాటం సాగించాలి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న




**మొదటిపేజీ తరువాయి...** బీసీల కోసం పోరాడుతున్న వారిని గుండెలకు అత్తుకుంటామని, అదే సమయంలో వ్యతిరేఖంగా చేసేవారిని తరిమికొడుతామని హెచ్చరించారు. మాకు రావాల్సిన వాటా మాకు ఇస్తే తీసుకుంటామని, లేదంటే గుంజుకునే పరిస్థితి వస్తుందని అన్నారు. రాబోవు ఎన్నికలలో బీసిలదే రాజ్యాధికారం చేపట్టనున్నామని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు రాజకీయ పార్టీలలో బిసి సెల్ ఉండదని ఓసి సెల్ ఉంటుందని అన్నారు. ప్రగతి భవన్, బిఆర్ఎస్ పార్టీల భవనాలు స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు నారగోని, సూర్యరావు, నర్సయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో పేద ప్రజలకు ఎంతో మేలు

**మొదటిపేజీ తరువాయి...**

ఈ కార్యక్రమంలో గడ్డన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ భాస్కర చారి, తుర్క యంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకురుమ మంగమ్మ శివకుమార్, యాచారం మండల పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహా, నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, సికెందర్ రెడ్డి, కొడవటికంటి శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మేతరి దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనలో తెలంగాణ రోల్ మోడల్



**మొదటిపేజీ తరువాయి...** ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందన్నారు. కెసిఆర్ తన పదేళ్ల పాలనలో అప్పులు చేసిన ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని తెలిపారు. కొందరు నాయకులు స్థానిక సంస్థలు వచ్చాయని అందుకోసమే పాదయాత్ర చేపట్టారని చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటామని అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల వైపే ఉన్నామని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చామని ప్రజలకు దూరంగా ఉండమని ప్రజలతో ప్రజల ఆశయాలకు అనుగుణంగా, అందరి ఫలాలు అందుతున్నాయా లేవా అని తెలుసుకోవడానికి ఈ పాదయాత్ర చేపట్టినట్టు ఆయన స్పష్టం చేశారు. పాదయాత్ర అనంతరం కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం సమావేశంలో కార్యకర్తలు నాయకుల సలహాలు సూచనలు కూడా స్వీకరించడం జరుగుతుందన్నారు. కుటుంబ పాలన అంతమొందిం చాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకుని ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడి అధికారాన్ని ఇచ్చారన్నారు. తెలంగాణ ప్రజల జీవితంలో వెలుగులు నింపుతామన్నారు. చట్టసభల్లో, విద్యా, ఉద్యోగ నియామకాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని బిల్లును పార్లమెంట్ కు పంపిస్తే బిజెపి తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. బిజెపి మోసపూరిత కుట్ర లను తిప్పి కొట్టి బిజెపి మెడలు వంచి అయినా బీసీ బిల్లును సాధిస్తామన్నారు. ఇందులో భాగంగానే ఆగస్టు 5,6,7వ తేదీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసి బిజెపితో పోరాడి బిసి బిల్లును సాధిస్తామన్నారు. బీసీ బిల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడితే మరొక నాయకుడి కూతురు బిసి బిల్లు నేనే సాధించాను అంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు బీసీ కానీ ఆ మహిళ బీసీ బిల్లు తన వల్లే వచ్చిందని చెప్పుకోవడం ఏమిటనీ ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రెడ్డి అయిన కూడా బీసీల కోసం బిల్లును తీసుకువచ్చారని అదేవిధంగా బలహీన వర్గాలలో వర్గీకరణ కోసం ఇరువర్గాలను ఒప్పించి మరి బిల్లును సాధించారని తెలిపారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో 25 వేల ఉద్యోగాలు ఇస్తే కేవలం 20 నెలల కాలంలో 65 వేల ఉద్యోగాలు ఇచ్చామని మరో 35 వేల ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు దీంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో లక్ష ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర చరిత్రలో ఉండదని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ మళ్ళీ వస్తుందని కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ఉంటుందని ఇలాంటి యాత్రలు వచ్చే వ ం ా ద ం



సంవత్సరాలు కూడా ప్రజల మధ్యలో ప్రజల కోసం ఉంటూ పనిచేస్తామన్నారు. ప్రజాహిత పాదయాత్ర విజయవంతం చేసిన కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ నిర్వహించిన డిసిసి అధ్యక్షులు పరిగి నియోజకవర్గ శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డిని ఆయన అభినందించారు.

- ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేయడానికే పాదయాత్ర...
- జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు...

అధికారంలో ఉండి పాదయాత్ర ఎందుకు చేస్తున్నారని కొందరు మూర్ఖులు అంటున్నారని కానీ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండటానికి ఈ పాదయాత్ర




చేస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అన్ని హామీలు అమలు చేస్తున్నామని అవి ప్రజలకు తెలిసేందుకు చేస్తున్నామన్నారు. ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్లలో ఇల్లు కట్టుకోవాలి అన్న కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ద్వారా సహకారం చేసిందని అన్నారు. అందరితో సమానంగా ఉండాలని ధనవంతుడితో పాటు పేదవాడు కూడా సన్న బియ్యం తో భోజనం చేయాలనే సన్న బియ్యం కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. సన్నబియ్యానికి 500 బోనస్ మరియు రైతులకు రైతు భరోసా రుణమాఫీ కార్యక్రమం కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్లకు నాంది పలికి దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. బిజెపి,బి ఆర్ఎస్ కు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ తో కలిసి రావాలని బలహీన వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియకు కలిసి రావాలని సూచించారు. రేపు వచ్చే ప్రజాక్షేత్రంలో అన్ని తేలిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి,పరిగి, తాండూరు, చేవెళ్ల ఎమ్మెల్యే లు , రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, యాదయ్య, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- పాదయాత్ర సాగిందిలా.....

జన హిత పాదయాత్ర కార్యక్రమం గురువారం పరిగి మండల పరిధిలోని రంగాపూర్ గ్రామం నుండి ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల 45 నిమిషాలకు రంగాపూర్ గ్రామానికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం పాదయాత్రగా హనుమాన్ గండి మీదుగా పరిగి పట్టణానికి చేరుకొని బస్టాండ్ మీదుగా కొడంగల్ చౌరస్తా వరకు పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరై విజయవంతం చేశారు.







## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...**

గురువారం మినీ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు హౌసింగ్ అధికారులతో వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీ ల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన పనులు పురోగతి లో ఉండాలని అన్నారు. అర్హుడైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం ప్రభుత్వ ఉద్దేశమని, జీవితంలో సొంత ఇల్లు ఉంటె సమాజంలో వారికీ ఒక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.. జిల్లా లో ఇప్పటివరకు 11,785 మంజూరు అయ్యాయని, 5,778 గ్రౌన్డింగ్ అయ్యాయని ,882 ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నారని తెలిపారు. గతం లో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ఇండ్లు మంజూరు అయిన వారికీ బిల్లు తీసుకున్న లబ్దిదారులకు రెండవ సారి అవకాశము లేదని అన్నారు. స్లాబు లేవల్ వరకు జరుగుతున్న పనులు త్వరగా పనులు పూర్తి చేయాలి. ఇప్పటివరకు అయినంత వరకు బిల్లులు జమ అయ్యా యని .వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఇప్పటి వరకు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులలో వేగం పెంచాలని మున్సిపల్ సిబ్బంది ఆదేశించారు. ఇందిరమ్మ నిర్మా ణ పనులు త్వరగా జరిగేలా చొరవ చూపాలని సంబంధిత అధికారులను కోరారు. అనంతరము పి డి హౌసింగ్ అధికారి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయము తో ఎన్ని సమస్యలు ఉన్న హౌసింగ్ స్కీం ప్రోగ్రాం ను ముందుకు తీసుకు వెళ్లడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, ఉద్యోగ బాధ్యతలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో సంతోషాన్ని ఇ స్తుందని, పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని, అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న కార్యక్రమాలలో ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. వారికీ శాలువాలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,పి డి హౌసింగ్ కృష్ణయ్య, ముక్రం బాబా, డిఇ సయ్యద్ సాజిద్, తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'మహాలక్ష్మి' డబ్బులు పడుతున్నాయ్...!

**పోస్టాఫీస్‌కు పరిగెత్తిన మహిళలు, వికారాబాద్ జిల్లా పరిగిలో ఘటన**



పరిగి,మేజర్ న్యూస్ **(జూలై 31):** రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం డబ్బులు పడుతున్నా యంటూ పుకార్లు హోరెత్తా యి. దీంతో మహిళలంతా పోస్టాఫీ సు బారులు తీరారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా పరిగిలో జరిగింది. మహాలక్ష్మి స్కీమ్ డబ్బులు పోస్టాఫీస్ అకౌంట్ ఉంటేనే పడతాయ ంటూ రూమర్లు వచ్చాయి. దీంతో పోస్టాఫీసు మహిళలు అకౌంట్లు కావాలని వచ్చా రు. అందరూ ఒకేసారి అకౌంట్లు కావాలని ఎందుకు వచ్చారని పోస్టాఫీస్ మేనేజర్ ప్రశ్నించగా.. మహాలక్ష్మి పథకం డబ్బులు తపాలా శాఖ అకౌంట్ ఉంటేనే పడుతున్నాయని మహి ళలుచెప్పారు. అవన్నీ వట్టి పుకార్లని, అలాంటిదేమీ లేదు మేనేజర్ అనడంతో మహిళలు నిరాశతో వెనుదిరిగారు.

# మక్తమాధారం – నేదునూర్ బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి

- మక్తమాధారం నుండి 2.8కి.మీ బిటి రోడ్డు నిర్మాణానికి 5నెలల కిందట ఎమ్మెల్యే కసిరెడ్డిచే శంఖుస్థాపన
- కేవలం మూడురోజులు రోడ్డుపక్కన గోతులు తీసి మట్టితో వదిలేసిన కాంట్రాక్టర్
- వాహనాలు ఎదురెదురు సమయాల్లో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి
- వెంటనే బిటిరోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించి ఇబ్బందులు తీర్చాలి:బిజెపి జిల్లా నాయకులు నింగ్యారి యాదగిరి



కాంట్రాక్టర్, అధికారుల పట్టింపులేని తనంతో నేదునూర్ రహదారి దుస్థితి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 31): కడ్తాల్ మండలం మక్తమాధారం నుండి నేదునూర్ రహదారిలో 2.8 కిలోమీటర్ల బిటిరోడ్డు నిర్మాణానికి గత 5 నెలల కిందట కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంఖుస్థాపన చేయగా నేటికి బిటి నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం విడ్డూరంగా వుందని భారతీయజనతాపార్టీ జిల్లా నాయకులు, మక్తమాధారం మాజీ వార్డుసభ్యులు నింగ్యారి యాదగిరి అన్నారు. శంఖుస్థాపన జరిగిన తర్వాత మూడురోజులపాటు రోడ్డుపక్కన గోతులు తవ్వి మట్టిని నింపి వదిలేసిన కాంట్రాక్టర్ ఆ తర్వాత ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో ఇరుకుగా ఉన్న ఈ రహదారిలో వాహనాలు ఎదురెదురు సమయంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మక్తమాధారం నుండి నేదునూర్ వెళ్ళే రోడ్డు దుస్థితి గురించి నింగ్యారి మాట్లాడుతూ కాంట్రాక్టర్, అధికారుల పట్టింపులేనితనంతో బిటిరోడ్డు నిర్మాణం పూర్తికాక ఈ రహదారిలో నడిచే ఆర్టీసి బస్సులు రద్దు అయి గ్రామస్థులు, పాఠశాలల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. అసలే వర్షాకాలం కాగా ఇరుకు రోడ్డులో ద్విచక్ర వాహనాల రాకపోకలకు సైతం తీవ్ర అసౌకర్యంగా మారిన ఈ రహదారిని వెంటనే బిటిగా మార్చేందుకు సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపాలని నింగ్యారి యాదగిరి కోరారు.



బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరుతున్న నింగ్యారి యాదగిరి

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

–చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 31) ః ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయం సూపరిడెంటెంట్ వరయూరి రవీందర్ పదవీ విరమణ సందర్భంగా గురువారం చేవెళ్లలోని ఈశ్వరీ బాంకెట్ హాల్‌లో ఉద్యోగ పదవీ విరమణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రవీందర్ దంపతులను ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.... ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సర్వసాధారణమన్నారు. ఉద్యోగానికి మాత్రమే విరమణ అని, సేవకు కాదన్నారు. జీవితాంతం పేదలకు తనవంతు సేవలు అందించాలని సూచించారు. 35ఏళ్ల పాటు ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు ఎన్నో సేవలందించిన ఆయన ఇకానుంచి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీసీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో హిమాబింధు, ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

# కార్మికుల ఆకలి అరుపులపై ప్రభుత్వానికి దయలేదా?

- ఐదు రూపాయల భోజనానికి శంషాబాద్ లేబర్ అడ్డా కార్మికుల వినతులు వర్ధిలేకపోతున్నాయి
- గత ఎన్నికల్లో హామీలిచ్చిన నేతలు ఇప్పుడు పట్టించుకోవడం లేదని మండిపడుతున్న కార్మికులు
- ఎయిర్‌పోర్ట్ హైవే రోడ్డుపై ధర్నాకు సన్నద్ధత - సీపీఐ నేతల పిలుపు




శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 31) : శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద పనిచేస్తున్న రోజువారి కార్మికులు ఐదు రూపాయల భోజనం అందించాలని ప్రభుత్వాన్ని పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఉప్పల్ కమిషనర్ వంటి అధికారులకు విన్నపించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిరాశకు గురయ్యారు."మేము పేదలు కావచ్చు గాని మాకూ గౌరవంతో జీవించాలనే హక్కు ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్ని నేతలు మర్చిపోయారు. ప్రేమలేని పాలకుల వల్ల మా జీవితం మిగిలేదేంటీ?" అంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు %-% మండల కార్యదర్శి నర్రా గిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం స్టేట్ కమిటీ సభ్యుడు గిలక రాజు, నరేష్ తదితరులు ఈ అంశంపై కార్మికులతో చర్చించారు. త్వరలో ఎయిర్‌పోర్ట్ హైవే రోడ్డుపై పెద్దఎత్తున ధర్నాకు పిలుపునివ్వాలన్న ఆలోచనలో ఉన్నట్టు వెల్లడించారు."స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట కూడా నిరసన చేపడతాం. మాటలు కాదు... చర్యలు కావాలి" అని నేతలు హితవు పలికారు.




# కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్‌లో లంబాడీలకు స్థానం లేకపోవడం శోచనీయం

- రాష్ట్ర క్యాబినెట్‌లో లంబాడీలకు స్థానం కల్పించాలన్న డిమాండ్‌తో గిరిజన విద్యార్థి సంఘాల గాంధీముట్టడికి తరలకుండ బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షుడి హౌజ్ అరెస్ట్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 31): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్‌లో లంబాడీలకు స్థానం కల్పించకపోవడం శోఛణీయమని బిఆర్ఎస్ ఎస్టిసెల్ మాడ్గుల మండల అధ్యక్షులు జర్పుల విజయ్ కుమార్‌నాయక్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గిరిజన ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని, అంతేగాకుండ 500 జనాభా కలిగిన గిరిజన తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతిలుగా మార్చి గిరిజన రిజర్వేషన్ల పెంపుకు బిఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు రాష్ట్ర క్యాబినెట్‌లో గిరిజన శాసనసభ్యులకు స్థానం దక్కకపోవడంపై గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించతలపెట్టిన గాంధీభవన్ ముట్టడికి తరలకుండ తనను మాడ్గుల పోలీసులు జర్పులతాండలో హౌజ్ అరెస్ట్ చేసినట్లు విజయ్‌కుమార్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజాప్రతినిధుల పట్ల వివక్ష చూపుతున్న కాంగ్రెస్ సర్కార్‌కు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు గిరిజనులనందరిని చైతన్యం చేయనున్నట్లు విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

# మేమెంతో మాకంత గోడపత్రిక ఆవిష్కరణ...




మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 31)ః ఆగస్టు 3వ తేదిన జరిగే వైశ్య రాజకీయ రణబేరి మెమెంతో మాకెంతో గొడపత్రిక ఆవిష్కరణ వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఆర్య వైశ్య ఆపిషియల్స్ అండ్ ప్రోఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా 2 అధ్యక్షులు పాల్గొని విడుదల చేశారు. మణికొండ మున్సిపల్‌లోని బషీర్‌బాగ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో ఆగస్టు 3 ఆదివారం జరగబోయే వైశ్య రాజకీయ రణబేరి సభకు సంబంధించినటు గోడపత్రిక విడుదల చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సంరద్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇన్ని రాజకీయ పార్టీలు వైశ్యులను రాజకీయంగా గుర్తించడంలో విఫలమయ్యాయని అన్నారు. అలాంటి వైశ్యులను రాజకీయ పార్టీలు ప్రజలు మద్దతు ఇస్తే సేవ చేయడంలో ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మలి పెద్ది శంకర్, హైదరాబాద్ అధ్యక్షులు నమశ్శివాయ, రాష్ట్ర నాయకులు వీర బొమ్మ రమేష్, మహిళా అధ్యక్షురాలు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి : ఎంపీడీవో బాలశంకర్



మంచాల, మేజర్ న్యూస్ (జులై 31) : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. మండలంలోని ఆరుట్ల ఎస్సీ బాలుర వసతి గృహన్ని గురువారం ఆయన సందర్శించారు. విద్యార్థుల తరగతి గదులు, వంట గదులను పరిశీలించారు. ఆహారం నాణ్యత, బియ్యం తదితర వంట సామాగ్రితో పాటు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు అందించే ఆహారంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వసతి గృహంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని పేర్కొన్నారు.

# క్రింది స్థాయి ఉద్యోగివి మమ్మల్ని అడుగుతావా...








**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జూలై 31):**
చౌడాపూర్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ తన పెళ్లి నిమిత్తం 15 రోజులు లీవ్ తీసుకున్న అతని హాజర్ ప్రజెంట్ వేసుకొని తన నెల జీతాన్ని మరియు మూడు నెలల జీతాన్ని ఇవ్వకుండా మండల ఎంపీడీవో మరియు ఎం పీ ఓ ఆపుతూ ఇబ్బంది పెట్టడంతో ఈరోజు డిపిఓ ఆఫీస్ నుంచి వచ్చిన జీతాన్ని నా అకౌంట్లోకి జమ చేయకుండా నన్ను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని అడగడంతో నీకు ఎందుకు ఇవ్వాలి మన ఆఫీస్ విషయాలన్నీ బయటి వాళ్లకు చేరవేస్తున్నావు.నీ జీతం ఈ విలేజ్ నుండి ఆ విలేజ్ నుండి వేయిస్తున్నాం కదా మల్ల మమ్మల్ని ప్రశ్నిస్తున్నావా నీవు అంటూ అతని నీవు పని చేస్తావా వెళ్తావా అని వాళ్లు క్రింది స్థాయి ఉద్యోగులను అలా మాట్లాడడం చూసిన పత్రిక విలేకరులు కుమార్,అశోక్ వెళ్లి ప్రశ్నించడంతో వాళ్లను కూడా ఇష్టానుసారంగా మాట్లాడడం విడ్డూరంగా ఉండడం ఇది ఎంతవరకు సమాజసమని ప్రశ్నిస్తున్నారు.పై అధికారులని వాళ్ళ ఇష్టానుసారంగా క్రింది స్థాయి ఉద్యోగులను ప్రజలను తిట్టడం ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఎంపీడీవో పై తగిన చర్యలు తీసుకోగలరని కోరుతున్నారు.

# మహిళా పారిశ్రామికోత్సాహానికి బలమైన మెట్టు

### ● వ్యాపారాల్లో రాణించండి... ప్రభుత్వ పథకాల వనరులను వినియోగించండి
### ● ర్యాంప్ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సూచనలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(జూలై 31):** “మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. అందుకే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ప్రతి మహిళా వ్యాపారవేత్త కూడా వీటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలి” అని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీ హబ్ (వుమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ హబ్ – తెలంగాణ ఐటీ, ఈ & కమ్యూనికేషన్ శాఖ) మరియు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జరిగిన “ర్యాంప్” (రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్) అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు అధిక మొత్తంలో రుణాలు, 35 శాతం వరకు సబ్సిడీతో అనేక పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే అనేక మహిళలు వివిధ రంగాల్లో వ్యాపారాలు చేపట్టి లాభాలు ఆర్జిస్తున్నారని, వారికి మరింత మద్దతు అవసరమని అన్నారు. వ్యాపార నిర్వహణలో మార్కెటింగ్, రుణాల పొందడంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపికైన మహిళా వ్యాపారవేత్తలకు బిజినెస్ నైపుణ్యాలు, ప్రొడక్ట్ డెవలప్మెంట్, మార్కెటింగ్, బ్రాండింగ్, మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, నిపుణుల మెంటరింగ్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. సాంకేతిక యుగంలో మహిళలు అన్నిరంగాల్లో రాణించడం అభినందనీయం అన్నారు.
వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ – వరల్డ్ బ్యాంక్, కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ సహకారంతో అమలవుతున్న ఈ ర్యాంప్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని చెప్పారు. మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహాయం, శిక్షణ అందించేందుకు ఈ ప్రోగ్రాం ముఖ్యంగా రూపొందించబడిందన్నారు.
వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ – టెక్స్టైల్, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు వంటి రంగాల్లో ఉన్న మహిళా వ్యాపారవేత్తలకు ప్రొడక్ట్ డెవలప్మెంట్, డైవర్సిఫికేషన్, బ్రాండింగ్, మార్కెట్ యాక్సెస్, మెంటరింగ్, క్రెడిట్ లింకేజ్ తదితర అంశాల్లో పూర్తి స్థాయి మద్దతు అందనున్నదన్నారు. అనంతరం సభ్యుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో సాంబశివరావు, పీడీ మెప్మ విజయలక్ష్మి, వీ హబ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయిరామ్, జిల్లా స్వయం సహాయక సంఘాల అధ్యక్షురాలు అజయలక్ష్మి, డీఆర్‌పి డిఎస్. అమర్‌సింగ్, వివిధ మండలాల మహిళా సభ్యులు, ఇతర అధికారులు, వీ హబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అగష్టు 12నుండి జరిగే సీపీఐ మహజభలను విజయవంతం చేయండి

### సీపీఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మీ పండిత్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 31)**ః
ఈ నెల 12 నుండి తాండూరులో జరిగే సీపీఐ మహజభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి విజయలక్ష్మీ పండిత్ పెర్కోన్నారు. గురుఆరం పెద్దేముల్ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో సీపీఐ జెండాను అవిష్కరించారు. అనంతరం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయ లక్ష్మీ పండిత్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం చేయాల్సిన అసరం ఉందన్నారు. ఈ నెల 12న జరుగు మహసభల్లో ప్రభుత్నాకి పలు డిమాండ్‌లు చేస్తామని చెప్పారు. పేదలకు, మారు మూల గ్రామాల ప్రజలకు విద్య , వైధ్య సక్రమంగా అందేల ప్రభెత్వానికి బాద్యత ఉందని చెప్పారు.వికారాబాద్ జిల్లాలో తాండూరు నియోజక వర్గం వెనుక బడిన ప్రాతం కావడం వల్ల మెరుగైన వైధ్యం అందిచాలన్నారు.తాండూరులో జిల్లా ఆసుపత్రి ఉన్నా పేదలకు సరైన వైధ్యం లేదన్నారు.ఏ చిన్న సమస్య ఉన్నా ఇక్కడి వైధ్యులు హైద్రాబాద్‌కు రిఫర్ చేయడం తప్ప మరో మార్గం చేపడం లేదని ఆమే ఆవేధన వ్యక్తం చేశారు. అంతేగాకుండా తాండూరులో కార్మీకులు కూడ చాల మంది ఉన్నారన్నారు.ప్రభుత్వం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణంపై దృష్టి సారించాలని కోరారు.అప్పుడే అసలైన పేదలకు సరైన ప్రభుత్వం వైధ్యం లభిస్తుందన్నారు.



పెద్దేముల్‌లో సీపీఐ జెండా అవిష్కరిస్తున్న విజయలక్ష్మీ పండిత్

## ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ● కో- ఆర్డినేటర్ వెంకటేశ్వర్ రెడ్డి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 3):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుండి ఈనెల13 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కుల్కచర్ల మండల శ్రీ రామలింగేశ్వర కళాశాల కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరములో చేరుటకు ఇంటర్ ఇంటర్ జనరల్, ఒకేషనల్, ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసిన అభ్యర్థులు ఆగస్టు 13వ తేదీ లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని అడ్మిషన్ పొందాలని కోఆర్డినేటర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలియజేశారు. మరిన్ని వివరాలు www.braou gov.in వెబ్ సైట్‌ను సందర్శించాలన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

### మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



విద్యార్థులకు వాడిస్తున్న వంట సామాగ్రిని పరిశీలిస్తున్న మండల వైద్యాధికారి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 31)**
విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఆరోగ్యంగా పట్ల శ్రద్ధ వహిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాల పరిశుద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో 100 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో ఉన్న 20 మందినీ గుర్తించి మందులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## జనహిత"యాత్ర"కు భారీగా తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు..



**పూడూర్, మేజర్ న్యూస్ :**
(జులై 31): కాంగ్రెస్ జనహిత యాత్రకు భారీగా తరలి వెళ్లినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ తెలిపారు.మండల పరిధిలోని మన్నెగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పరిగి మండలంలోని రంగాపూర్ నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ యాత్రకు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాకతో పార్టీలో నూతన ఉత్సాహం నెలకొందన్నారు.రాష్ట్ర నాయకత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని తెలిపారు.ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టకుండా 42 శాతం రిజర్వేషన్లు మద్దతు పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,డిసిసి ఉపాధ్యక్షులు రఘునాథరెడ్డి, నాయకులు శ్రీనివాస్, అజీమ్ పటేల్, మోయిన్ పాషా, పెద్ద నారాయణ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్న...

### వికారాబాద్ మాజీ మెతుకు ఆనంద్



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 31):ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లు పెండింగ్ లో ఉంచుకోవడం సరికాదని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నానని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు.పార్టీ ఫిరాయి ంపులను నియంత్రించకపోతే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని, ఓటు వేసిన ప్రజల తీర్పునకు ప్రయోజనం లేకుండాపోయే అవకాశం ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ మరియు స్పీకర్ భారత రాజ్యాంగానికి కట్టుబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతారని ఆశిస్తున్నాను అని తెలిపారు.న్యాయవ్యవస్థను ఎవరు శాసించలేరని, అంతిమంగా న్యాయమే గెలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రేవంత్ సర్కార్‌లో లంబాడీలకు గుర్తింపు లేదు

**– కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 31):కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, సి.ఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్లో ఒక్క గిరిజన శాసనసభ్యుడికి కూడ మంత్రి పదవి ఇవ్వకపోవడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి గిరిజనుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడహక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మండి పడ్డారు. లంబాడీలకు జరిగిన అన్యాయంపై గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన గాంధీభవన్ ముట్టడికి తరలకుండ తనతో పాటు పలువురు గిరిజన సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కడ్తాల్ పోలీస్‌స్టేషన్ ఎదుట దశరథ్‌నాయక్ మాట్లాడుతూ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి లంబాడీల ఓట్లను దండుకున్న రేవంత్ రెడ్డి సర్కార్ గిరిజనుల పట్ల వివక్ష చూపుతూ తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి కావాలని లంబాడీలకు అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలంతా ఒక్కటై కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని దశరథ్‌నాయక్ ధీమా వ్యక్తం చేశారు. పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసినవారిలో సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, గిరిజన సంఘాల నాయకులు పాండు నాయక్, శ్రీను నాయక్, మోతిలాల్ నాయక్, కిషన్‌నాయక్, చందర్ నాయక్, భిక్య నాయక్ తదితరులు ఉన్నారు.

## నిర్బంధంతో ఉద్యమాలను ఆపలేరు : గిరిజన నేత ఆకాష్ నాయక్



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:31): ప్రజాస్వామ్యం లో గృహ నిర్బంధం హేతుబద్ధం కాదని ఆకాష్ నాయక్ అన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో లంబాడీ వర్గానికి మంత్రి పదవిని కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గిరిజన సంఘం చలో గాంధీభవన్. ముట్టడికి పిలుపు మేరకు వెల్దమనే సమయంలో నే జిల్లేడు చౌదరి గూడెం పోలీస్ లు ముందస్తు అరెస్ట్ చేసినట్లు ఆకాష్ నాయక్ అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియతో ఆకాష్ నాయక్ మాట్లాడుతూ. రాష్ట్ర మంత్రి వర్గంలో లంబాడీ వర్గానికి సామాజిక న్యాయం చేయాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు, ఉద్యమాలు చేసే బాధ్యత ప్రతిఒక్కరికీ ఉంటుందని ఆయన అన్నారు.%ఱ%. ఇలా ముందస్తు అరెస్ట్ లు చేస్తే ప్రజాస్వామ్యం పై, ఇటూ ప్రభుత్వానికి ప్రజల డిమాండ్ల పట్ల గౌరవం ఉండాలన్నారు. మా లంబాడీల కు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా న్యాయం జారుగలని అన్నారు. సామాజిక న్యాయం మాటల్లో కాదు కుర్చీల రూపంలో కల్పించాలని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభత్వం స్పందించి వెంటనే మా లంబాడీలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పెద్దషాపూర్ గ్రామంలో ఘనంగా భగవద్గీత పారాయణం





శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 31) : శంషాబాద్ మండలం పెద్దషాపూర్ గ్రామంలో శివరామాంజనేయ స్వామి దేవాలయం యందు గత 17 రోజులుగా భగవద్గీత పారాయణం బాలచంద్రు గురువు, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించబడింది ఆఖరి రోజున ఆలయ చైర్మన్ చేక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో 18వ భగవద్గీత అధ్యయనం పారాయణం నిర్వహించారు. అనంతరం చేక్కల ఎల్లయ్య ముదిరాజ్ బాలచంద్రు గురూజీ బృందానికి, భగవద్గీత పారాయణానికి తోడ్పడిన భక్తులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు గూడ రఘువీర్ పండిత్, గాదె రాజశేఖర్, కృష్ణ పటేల్, ప్రమోద్ పటేల్, తాళ్లపల్లి గణేష్, బొడ్డం నారాయణ, సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు సుమారు 300 మంది పాల్గొని భక్తి భావనలతో ఆ శ్రీకృష్ణ పరమాత్మ కృపకు పాత్రులైయారు.

# సిసి కెమరాలను పునరుద్ధరించాలి



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 31)ః సిసి కెమరాల పనితీరును పునరుద్ధరించి వాటిని రిపేర్ చేయాలని గురువారం మణికొండ మున్సిపల్‌లోని కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కి బిఆర్ఎస్ మున్సిపల్ యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాలను పరిశీలించడం, దొంగతనాలను పసి గట్టడం, నేర చరితులను కనిపెట్టడం వంటి కీలక పాత్ర పోషిస్తున్న సిసి కెమారాలను కోటి 20 లక్షలు వెచ్చించి నెలకొల్పి వాటి పర్యవేక్షణను పట్టించుకున్న నాధుడే లేడని వాటిని పరిశీలించి పనులు చేయని కెమాలాను బాగు చేయాలని అన్నారు. ఈ మధ్య వేణుగోపాల టెంపుల్ వద్ద జరిగిన ఆటో ప్రమాదం, పలు తదితర పరిణామాలలో జరిగిన వాటిని చూడడానికి వెళ్తే అవి పనిచేయడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చే శారు. ఈ కార్యక్రమలో నాయకులు అందే లక్ష్మణరావు, కందాడ ప్రవీణ్, తిరుపతి, కిరణ్, బాబురావు, వేణు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికురాలికి ఇంటి స్థలం విరాళం

**–60గజాల ఇంటి స్థలం ఇచ్చిన సత్యనారాయణరెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 31) ః ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారురాలుకు(పారిశుద్ధ్య కార్మికురాలు) ఇంటి స్థలం లేకపోవడంతో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి మంచి మనస్సుతో ముందుకొచ్చారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డు కార్మికురాలు తూర్పటి అండాలుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఇల్లు కట్టుకునేందుకు స్థలం లేకపోవడంతో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి ఉచితంగా 60గజాల ఇంటి స్థలం గురువారం చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసి చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ సమక్షంలో కార్మికురాలు అండాలుకు పట్టా కాగితాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్మికుల సేవలు వెలకట్టలేనివని, అలాంటి కార్మికురాలైన అండాలుకు ఇల్లు నిర్మించుకునేందుకు స్వంత స్థలం లేకపోవడంతోనే తాను ఉచితంగా 60గజాల స్థలం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా కృషి చేస్తామని తెలిపారు. వారితో పాటు మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పహాడీ షరీఫ్ పోలీస్ ఇన్స్పెక్టర్‌గా రాఘవేందర్ రెడ్డి బాధ్యతలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 31): పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా రాఘవేందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన బదిలీలో భాగంగా రాఘవేందర్ రెడ్డి పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన గురువారెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో రాఘవేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బాధ్యతలు చేపట్టిన ఆయనను పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

# ఘనంగా ప్రకాశ్ లాల్ వర్ధంతి...



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 31)ః భారతీయ యోగా సంస్థాన్ వ్యవస్థాపకులు దివంగత ప్రకాశ్‌లాల్ జి 16వ వర్ధంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని సంస్థ సభ్యులు సద్గురు ప్రసిడెంట్ మంజు అగర్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రకాశ్ లాల్ చిత్రపటానికి పూల మాల వే సి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యోగా టీచర్ బి. సుగుణ మాట్లాడుతూ అల్కాపూర్ నేతాజి పార్కులో జీవించు జీవింపచేయు అనే నినాదంలో ప్రతి రోజు ఉచిత యోగ సాధన చేయిస్తామని అన్నారు. 4000 మందికి పైగా సాదక్స్‌తో బారతీయ యోగ సంస్థ ప్రస్తుతం సేవా భావంతో ఉచితంగా యోగా నేర్పించబడుతుందని అన్నారు. ప్రకాశ్ లాల్ జి ఆశయాలకు అనుగూనంగా ప్రతిరోజు నిస్వార్థ సేవతో పని చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో నూకరాజు, విజయ సింహ, మహజన్ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర ఒక దొంగ నాటకం....



### వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 31):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర ఒక దొంగ నాటకమని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్నాళ్లు ప్రజలను మోసం చేసి ఇప్పుడు జనహిత పాదయాత్ర నిర్వహించడం హాస్యాస్పదం అని పేర్కొన్నారు.

**ఎందుకు ఈ పాదయాత్ర..?**

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలను మళ్ళీ మభ్యపెట్టి ఎలక్షన్లో లబ్ది పొందాలనె ప్రయత్నంలో భాగమే ఈ పాదయాత్ర అని ఆయన తెలిపారు.రాహుల్‌గాంధీ తెలంగాణలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకుని, ఆ సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఓ వైపు రుణమాఫీ, గిట్టుబాటు ధర మరియు రైతు భరోసాతో పాటు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తున్నారని తెలిపారు.రాహుల్ గాంధీని తీసుకొచ్చి, మాకు మాయ మాటలు చెప్పి మోసం చేసి ఓట్లు వేసుకున్నారని, ఇప్పుడు గాలికి వదిలేసారని నిరుద్యోగులు ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారని ఆయన తెలిపారు.రాష్ట్రంలో కల్తీ లేని ఆహారం కోసం విద్యార్థులు రోడ్ మీదకి వచ్చి పాదయాత్రలు చేస్తున్నారని,మంచినీటి కోసం మహిళలు రోడ్డు మీదకు వచ్చి కాళీ బిందెలతో నిరసనలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఇలా చెప్తూ పోతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, రాష్ట్ర ఆడపడుచులు, వృద్ధులు, ఆటోడ్రైవర్లు, విద్యార్థులు, నిరుద్యోగులు ప్రతి ఒక్కరూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.ఇలాంటి సమయంలో మీరు చేయాల్సింది పాదయాత్ర కాదు సరైన పాలన అని ఎద్దేవ చేశారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చింది రాష్ట్రాన్ని సంక్షేమం మరియు అభివృద్ధి పథంలో నడిపించడానికి కానీ రేవంత్ రెడ్డి మీడియా సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలను సమాజం ఛీత్కరించే భాషతో మాట్లాడడం, మాట్లాడించడం తప్ప చేసిందేం లేదన్నారు. సీఎం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రజల నమ్మకాన్ని ఎప్పుడో కోల్పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కానీ, రేవంత్ రెడ్డి కానీ ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే ప్రయత్నం కూడా చెయ్యలేదని ,ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైన మిమ్మల్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తరిమి కొట్టి మీకు తగిన గుణపాఠాన్ని చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# పిడి హౌజింగ్ అధికారి కృష్ణయ్యకు వీడ్కోలు



వీడ్కోలు పలుకుతున్న అధికారులు.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 31):** పదవి విరమణ పొందుతున్న పి డి హౌసింగ్ అధికారి కృష్ణయ్యకి టిజిఓ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. గురువారం సమీకృత కార్యాలయాల సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మాట్లాడుతూ... హౌసింగ్ పెద్ద శాఖలో హౌసింగ్ స్కీం ప్రభుత్వం తీసుకొచ్చింది. గతంలో శాఖను ఏర్పాటు చేసి పిడి గారు సక్సెస్ అయ్యారు. సౌమ్యులు, ఉదారంగా ఉండేవారు, ఫీల్డ్ వర్క్ మొబిలైజ్ చేసి లేట్ అవర్స్‌లో ఆఫీస్‌లో ఉండి పని చేసేవారు. 10000 దరఖాస్తు లు తీసుకొని గ్రౌండింగ్ చేయడం ఆశమాశి కాదు,రిటైర్ మెంట్ సమయంలో కూడా పని చేసి పదవి పెరుగుతున్న కొద్ది బాధ్యతలు పెరుగుతాయి. పండగ పూట కూడా ఆఫీస్ వర్క్ చేయాల్సిన అవసరం ఉంటుంది.కుటుంబ సభ్యుల కంటే ఆఫీస్ స్టాఫ్‌తోనే ఎక్కువ టైం గడుపుతాము. ఎటువంటి మచ్చ లేకుండా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి హ్యాపీగా సర్వీస్ పూర్తి చేసారని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం మీ కుటుంబ సభ్యులతో కలిసి మీ శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలనిఅయన కోరారు. అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ హౌసింగ్ శాఖకు ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి పదవి విరమణ అనంతరం వారి జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

పిడి కృష్ణయ్య మాట్లాడుతూఉద్యోగంలో మెలకువలు నేర్చుకొని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో లబ్ధిదారులకు నాణ్యమైన ఇండ్లు నిర్మించుకునేందుకు మన వంతు బాధ్యత నెరవేర్చుకోవాలని, హౌసింగ్ స్కీంను ముందుకు తీసుకె ల్లాలని ఈ సందర్భంగా సూచిం చారు.జిల్లా అధికారులు వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో టి జి ఓ సెక్రటరీ మహమ్మద్ సత్తార్, వ్యవసాయ అధికారి రాజా రత్న ము, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాసుదేవ్ సేవలు ప్రశంసనీయం - డా. సీ. ఉమా గౌరీ

### ● రైతులకు, మహిళలకు ఆర్థిక బలాన్నిచ్చే మూడో శాఖ రాంపల్లిలో ప్రారంభం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 31):** విపత్తుల వేళ ప్రజలకు ఆర్థిక అండగా నిలుస్తూ, సహకార మార్గంలో అభివృద్ధికి తోడ్పడుతున్న వాసుదేవ్ మ్యూచువల్ ఎయిడెడ్ కో– ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ – తన మూడో శాఖను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపల్ రాంపల్లి క్రాస్‌రోడ్‌లో ఘనంగా ప్రారంభించింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరీ మాట్లాడుతూ..“వాసుదేవ్ సంస్థ గ్రామీణ ప్రజల ఆర్థిక అవసరాలను గుర్తించి, తక్కువ వడ్డీతో సమయానికి రుణాలు అందిస్తోంది. ఇలాంటి సంస్థలు ప్రతి మండలంలో ఉంటే, రైతులు, మహిళలు ఆర్థికంగా బలపడతారు” అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ డీఎంహెచ్ఓ డా. మల్లికార్జునరావు, పారిశ్రామికవేత్త రాము యాదవ్, తులసి హాస్పిటల్ జీఎం శ్రీనివాసరెడ్డి, జీనియా హాస్పిటల్ డైరెక్టర్ డా. పూర్ణచంద్రరెడ్డి, సంస్థ చైర్మన్ కావూరి రామారావు, ఎండీ వై. నాగేశ్వరరావు, సీఈఓ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**చైర్మన్ కావూరి రామారావు మాట్లాడుతూ..**

“సంస్థ స్థాపన నుంచి ఇప్పటివరకు 6000 మందికి సేవలు అందించాం. రూ.7 కోట్ల టర్నోవర్‌తో ప్రజల్లో విశ్వాసాన్ని పొందాం. ప్రజల ఆర్థిక భద్రతే మా లక్ష్యం” అన్నారు.

**ఎండీ వై. నాగేశ్వరరావు, సీఈఓ మురళీకృష్ణలు మాట్లాడుతూ..**



“15 శాతం వడ్డీతో డిపాజిట్లు స్వీకరిస్తున్నాం. నిర్దేశిత సమయంలో రుణాల మంజూరు, నిధుల లభ్యతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నాం. ఇప్పటివరకు మూడో శాఖతో కలిపి 20 మందికి ఉద్యోగావకాశాలు కల్పించాం” అని తెలిపారు.ప్రస్తుతం సంస్థ ప్రధాన కేంద్రం జీడిమెట్లలో, రెండో శాఖ ఉప్పల్‌లో, మూడో శాఖ రాంపల్లిలో కొనసాగు తోంది. త్వరలో మరిన్ని శాఖలు ప్రారంభించనున్న ట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యు. శ్రీనివాసరావు, ఏరియా మేనేజర్ కె. నాగరా జు, ఏజీఎం సురేష్, బ్రాంచ్ మేనేజర్ రాంబాబు, పి. శేఖర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దోమ తాహసిల్దార్‌ను సన్మానించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 31):** దోమ మండల కార్యాలయంలో తహసిల్దార్ గోవిందమ్మ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, లింగయ్య, శ్రీనివాస్, దోమ శ్రీనివాస్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బొంపల్లిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 31):** దోమ మండల పరిధిలో ని బొంపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణి చేస్తున్న ఉప తాహసిల్దార్ నర్సిములు, ఎంపీడీఓ గ్యామా పంచాయితీ కార్యదర్శి మీనా, రేషన్ డీలర్ నరేందర్. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా వెంటనే అర్హులైన ప్రతి నిరుపేద వాళ్లకు రేషన్ కార్డు ఇస్తుందని రేషన్ కార్డు తో పాటు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీపెద్దలు, యువకులు,గ్రామస్తులులబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ ముట్టడికి వెళుతున్న గిరిజన విద్యార్థి సంఘం నాయకుల ముందస్తు అరెస్టు



**దోమ, మేజర్ న్యూస్ (జులై 31):** గిరిజన విద్యార్థి సంఘం నాయకుల అరెస్టును ఖండిస్తున్న జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్. గురువారం గాంధీభవన్ ముట్టడిలో భాగంగా హైదరాబాద్ కు వెళుతున్న గిరిజన విద్యార్థి సంఘం దోమ మండల అధ్యక్షులు సునీల్ నాయక్ ను ముందస్తు అరెస్టు చేసి దోమ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సునీల్ నాయక్ మాట్లాడుతూ లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని లేనియెడల గిరిజన విద్యార్థి సంఘం తరపు నుండి ధర్నాలు చేస్తామని..

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని మా పోరాటం ఇంతటితో ఆగదని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా సునీల్ నాయక్ తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ళు పేరుతో ఉన్న ఇంటిని కూల్చేపించారు

- ఇప్పుడు ఇళ్ళు లేకుండా చేశారు
- ప్రభుత్వం తనకు తగు న్యాయం చేశాయాలి - బాధితురాలు హేమలత



మంజూరు పత్రం చూపుతున్న హేమలత.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 31) :** ఇందిరమ్మ ఇళ్ళు వచ్చిందని ఉన్న ఇంటిని కూల్చుకొని అద్దె ఇంటిలో ఉంటున్న ఓ ఒంటరి మహిళాకు తీరికగా నీ ఇంటి స్థలంలో భవన నిర్మాణానికి నిషేదం ఉందని మున్సిపాలిటీ అధికారులు చెప్పడంతో ఉన్న ఇళ్ళు కూల్చుకోమని చెప్పి, ఇప్పుడు ఇళ్ళు లేకుండా చేశారని సదర్ మహిళా బోరుమంటుంది. ఎంత మంది అధికారులు చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే వారు కరువైనారని సదర్ బాధితురాలు హేమలత వాపోయారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల రెవెన్యూ పరిధి ఏకశీలన నగర్ వెంచర్ లోని ప్లాట్ నంబర్ 546లో 50 గజాల స్థలం వద్ద హేమలత గురువారం విలేకర్లతో మాట్లాడుతూ తను నారపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యలయం డాక్యుమెంట్ నంబర్ 4231/2014తో 2014 సంవత్సరం కొనుగోలు చేశానని, ఇట్టి స్థలంలో పదేళ్ళ క్రితమే ఎలాంటి మౌలిక సదుపాయాలు లేని సమయంలోనే రేకుల ఇంటి నిర్మాణం చేసుకొని తన ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటూ వస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థలం ఉన్న అర్హులైన వారికి 5లక్షలతో ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తుండడంతో తను ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్నానని, దీనికి 22 మే 2025 నాడు అధికారుల చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు పత్రం అందుకోవడం జరిగిందని పేర్కొన్నారు. దీనితో ఎట్టకేలకు తన సొంతింటి కల సాకారం అవుతుందని ఆనందించానని, ఇంటి నిర్మిణానికి తనకున్న 50 గజాలలో ఉన్న రేకుల ఇంటిని కూల్చివేసుకొని ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయమని మున్సిపాలిటీ అధికారులను సంప్రదించగా చావు కబురు సల్లగా చెప్పినట్లు ఇంటి స్థలం ఉన్న సర్వేనంబర్లలో భవన నిర్మాణాలకు నిషేదం ఉందని తెలిపారని బాధితురాలు వాపోయారు. ఎందుకని అధికారులను ప్రశ్నిస్తే ఫిబ్రవరిలో ఏకశీల నగర్ సర్వే నంబర్ 739 నుండి 742 వరకు ఇండ్లు నిర్మించరాదని సర్యూలర్ ఉందని తెలిపారని, సర్యూలర్ ఉన్నప్పుడు తనకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం ఎలా ఇచ్చారని హేమలత ప్రశ్నిస్తున్నారు. హైడ్రా అధికారులు, జిల్లా అధికారులు, మున్సిపాలిటీ అధికారుల చుట్టు ఎన్ని సార్లు తిరిగిన ఎవరు పట్టించుకోవడం లేదని, తను రోడ్డున పడ్డానని, అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని ఆమె కోరారు.



పాత రేకుల ఇళ్ళు ఫైల్ ఫోటో.

# ఎర్ర మట్టిగుట్టలు మాయం...

- అక్రమ మట్టి రవాణాకు అడ్డు కట్టలేదా..
- ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దందా..
- ఇందిరమ్మ ఇళ్ళకు షరతులు వర్తించవా.
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు..



**పూడూర్ ,మేజర్ న్యూస్( జులై 31):** ప్రభుత్వ పెద్దల అండదండలతో ఇష్టం వచ్చినట్లుగా ఎర్ర మట్టి తవ్వకాలు చేపడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ భూముల్లో మట్టిని తవ్వి వైట్ కలర్ మాఫియా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. మట్టి మాఫియా పూడూర్ మండల పరిధిలోని బాకాపూర్,కొత్తపల్లి శివారులో అక్రమంగా మట్టిని తవ్వి విక్రయాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు.ఎర్ర మట్టి మాఫియా తమపై దాడులు జరగకుండా అధికారులతో రహస్య రహస్య ఒప్పందాలతో వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో అక్రమంగా దర్జాగా ఎర్రమట్టి వ్యాపారం జరుగుతున్న అధికారులు తమకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో పట్టపగలు టిప్పర్లతో మట్టి రవాణా చేస్తున్న పట్టించుకునే అధికారులు కరువైనట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మట్టిని తరలించి టిప్పరుకు 4- 5 వేలకు పైగా ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా మట్టి మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న వ్యక్తులే మట్టిని తవ్వి విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమంగా ఎర్రమట్టి తవ్వి సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా పై అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి ఘనంగా వీడ్కోలు

**కందుకూరు,మేజర్‌న్యూస్ ( జులై 31):** బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.కందుకూరు మండలంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలో ఏపీఎం కవిత 2021 నుండి 2025 వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి బదిలీపై కేశంపేట్ మండలానికి వెళ్ళారు. గురువారం మండల సమాఖ్య సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఎంపీడీవో సరిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఉద్యోగ నిర్వహణలో తమవంతు ఉగ్యోత బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తే మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.అనంతరం మండల సమాఖ్య ఆద్వర్యంలో ఏపీఎంకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నేదునూరు,గుమ్మడవెల్లి బ్యాంక్ మేనేజర్లు రాధకృష్ణ, ప్రసాద్,సీసీలు రాజబాబు,మాధవి, మైసయ్యా, గణేష్, ప్రభాకర్,శ్రీలత,ధనలక్ష్మీ శ్రీహరి,హైమావతి,యాదయ్యా,వీఓఏలు సరస్వతి, శారద,రాజేశ్వరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఏపీఎం కవిత దంపతులకు ఘనంగా సన్మానిస్తున్న సిబ్బంది

### మృతిచెందిన సింగిల్‌విండో ఉద్యోగి కుటుంబానికి

# గ్యాడ్యూటీ చెక్కు అందజేత

- రూ.5లక్షల 20వేల చెక్కును మృతుడి కుటుంబీకులకు అందజేసిన సింగిల్‌విండో ఛైర్మన్ అశోక్



బుచ్చయ్య భార్యకు గ్యాడ్యూటి చెక్కును అందజేస్తున్న ఛైర్మన్ గొర్లపల్లి అశోక్

**నందిగామ, మేజర్‌న్యూస్ (జులై 31):** నందిగామ మండలం చేగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సబార్డినేట్‌గా సేవలందిస్తూ మతిచెందిన జి.బుచ్చయ్య కుటుంబానికి గురువారం 5లక్షల 20వేల రూపాయల గ్యాడ్యూటి చెక్కును సింగిల్‌విండో ఛైర్మన్ గొర్లపల్లి అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో బుచ్చయ్య అందించిన సేవలను ఛైర్మన్ కొనియాడుతూ ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా వుంటామని తెలిపారు. ఈ మేరకు మంజూరైన 5లక్షల 20వేల రూపాయల చెక్కును బుచ్చయ్య భార్య భాగ్యమ్మకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండోవైస్ ఛైర్మన్ పద్మారావు, సిఇఓ వెంకటయ్య, డైరెక్టర్ జాలగూడెం అనితసాములయ్య, సింగిల్‌విండో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరి నాట్లకు అడ్డుగా విరిగిన విద్యుత్ స్తంభం

- చెరువు కట్టకింద బోర్లకు విద్యుత్ లేక రైతులకు తీవ్ర ఇబ్బంది
- అధికారులు తక్షణం స్పందించాలి



**మేడ్చల్ మేజర్ న్యూస్, (జులై 31):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని సోమారం గ్రామంలో గత వానాకాలంలో కురిసిన గాలివానల ప్రభావంతో చెరువు కట్టకింద ఉన్న ఒక విద్యుత్ స్తంభం విరిగి పడింది. ఈ ఘటనతో గ్రామంలోని రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విరిగిపోయిన స్తంభం వల్ల చెరువు నీటిని బోర్ల ద్వారా పంట పొలాలకు పంపించే వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది. గత నాలుగు రోజులుగా బోర్లు నడవకపోవడంతో వరి నాట్లను వాయిదా వేయాల్సి న పరిస్థితి ఏర్పడింది. సాగు కాలంలో నీటి కొరత రైతులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.రైతులు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను పలుమార్లు కోరినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే చర్యలు తీసుకుని విద్యుత్ సరఫరా పునరుద్ధరించలేక పోతే పంట నష్టం తప్పదని వారు హెచ్చరిస్తున్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

### కమిషనర్ వాణి



మొక్కలు నీరు పోస్తున్న కమిషనర్ వాణి

**మహే శ్వరం, మేజర్ న్యూస్ (జులై31):** పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అందకు మొక్కలు విరివిగా నాటడం వల్ల ప్రకృతి సమతుల్యతను కాపాడు కోవచ్చని మున్సిపల్ కమీషనర్ వాణి తెలిపారు. గురు వారం తుక్కగూడ మున్సిపాలిటీ రావిరాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద చెరువు వద్ద మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం లో భాగంగా 59వ రోజు తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలోని రావిర్యాల తడిచెత్త, పొడిచెత్త వేరు చేయుట అవగాహన కార్యక్రమం నిర్వహించనైనది తడిచెత్త, పొడిచెత్త వేరు వేరు వేరు చేసి పురపాలక సంఘ వాహనాలకు అందజేయాలని తెలియచేశారు. మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య,సౌమిక్ కుమార్, గుణాకర్, మల్లేష్, స్ఫూర్తి, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, బిల్ కలెక్టర్స్, సానిటేషన్ జవాన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితం ముగిసినా...
# సేవా యాత్రకు నిలకడగా గుర్తింపు




- లక్ష్మణ్‌కు పదవీ విరమణ సందర్భంగా టీఎన్జీఓ ఆధ్వర్యంలో ఘన సన్మానం
- "చిరస్మరణీయమైన నిబద్ధత - ప్రతి ఉద్యోగికి ఆదర్శం" అని అభినందించిన సహచరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూలై 31) :** ప్రభుత్వ సేవల్లో 43 సంవత్సరాలు 6 నెలలపాటు అంకితభావంతో పని చేసిన కె. లక్ష్మణ్ పదవీ విరమణ సందర్భంగా తెలంగాణ నాన్ గెజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా భవన్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఉమ్మడి రంగారెడ్డి (మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్) జిల్లాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించిన లక్ష్మణ్‌కు ఈ కార్యక్రమంలో శాలువా, గజమాలు కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎన్జీఓ రాష్ట్ర, జిల్లా, యూనిట్ స్థాయి నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ మొత్తం భావోద్వేగాల మధ్య కొనసాగింది.

**ప్రభుత్వ సేవలకే జీవితం అంకితం**

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్ మోహన్ మాట్లాడుతూ–

"లక్ష్మణ్ ప్రభుత్వ ఉద్యోగిగా తన జీవితాన్ని సమర్పించారు. మార్గదర్శిగా, నాయకునిగా ఆయన వ్యవహరించిన తీరు ఆదర్శంగా నిలిచింది. సహచర ఉద్యోగులకు ప్రోత్సాహం కల్పించడంతోపాటు, సమస్యల పరిష్కారంలో చొరవ చూపారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు.

**మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్ మాట్లాడుతూ–**

"లక్ష్మణ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో విలక్షణమైన సేవలందించారు. టీఎన్జీఓ బలోపేతానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. ఆయన నిబద్ధత, శ్రమ, త్యాగం ప్రతి ఉద్యోగికి స్ఫూర్తిదాయకం. ఆయనను ఘనంగా సన్మానించడం మాకు గౌరవంగా భావిస్తున్నాం" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈశ్వర్, శశికాంత్ రెడ్డి (సెంట్రల్ ఈసీ సభ్యులు), విజయ్ కుమార్ (రంగారెడ్డి జిల్లా కార్యదర్శి), శివ కుమార్ (వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు), రవిచంద్రన్ (మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షుడు), భరత్ కుమార్ (కార్యదర్శి), శేష సాయి గిరికాంత్, కార్తీక్ (కోశాధికారులు), నసీమా (కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షురాలు), సత్య జ్యోతి (కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షురాలు), అరుణ (మల్కాజ్గిరి యూనిట్ కార్యదర్శి), శ్రీనివాస్, అంజనన్న (మేడ్చల్ యూనిట్), సంజయ్ సింగ్, జేమ్స్ దాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కీసర సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నేతలు



కీసర సీఐ ఆంజనేయులు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన చంద్ర రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు.

**కీసర,మేజర్ న్యూస్ జూలై 31:** కీసర పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించిన సీఐ ఆంజనేయులు ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. బీజేపీ నాయకులు ఇతర కార్యకర్తలు కూడా ఈ సందర్భంగా హాజరయ్యారు.

# 2న కొడంగల్‌కు మందకృష్ణ మాదిగ రాక

## వీహెచ్‌పీఎస్ జాతీయ గౌరవ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్‌రావు



మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్ జాతీయ గౌరవ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్‌రావు

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 31):** ఈ నెల 2న కొడంగల్‌కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ రానున్నట్లు దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ గౌరవ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్‌రావు తెలిపారు. గురువారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో దివ్యాంగుల, వృద్ధుల, వితంతువుల జిల్లా మహాగర్జన ప్రచార రథాలను వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పింఛన్ పెంపు కోసం ఈ నెల 2న కొడంగల్‌లో మహాగర్జన తలపెట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌లను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 2న కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు జరిగే మహాగర్జన సభకు దివ్యాంగులు, వృద్ధులు, వితంతవులు, ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు నాగరాజు, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ నాయకులు నరేంద్రబాబు, ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు బిక్షపతి, దేవదాస్, నర్సింగ్‌రావు, నర్సన్న, ఎలీషా, సుధాకర్, శివ, చిరంజీవి, ప్రవీణ్, అంజి, మల్కప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా డైరీ / షిప్ ఫార్మింగ్‌ను పారదర్శకంగా అమలు చేయాలి

## మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్



మాట్లాడుతున్న టీఎస్‌యంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 31):** మైనారిటీల అభ్యున్నతికి ఇందిరా డైరీ / షిప్ ఫార్మింగ్ పైలెట్ ప్రాజెక్టును పారదర్శకంగా అమలు చేయాలని మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరా డైరీ / షిప్ ఫార్మింగ్ పైలెట్ ప్రాజెక్టును కొడంగల్ నియోజకవర్గంలో ప్రారంభించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఉత్తర్వు జారీ అయినప్పటికీ బహిరంగంగా ప్రచురించకపోవడం, కొందరు రాజకీయ నాయకులు అధికారులపై వత్తిడి తీసుకురావడంతో తమ అనుచరులకే పరిమితం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో 40వేల మైనారిటీలు ఉన్నారని, ఈ ప్రాజెక్టులో వారి వాటా తక్కువగా ఉందన్నారు. కనీసం 25 శాతం మైనారిటీ లబ్ధిదారులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మొహ్మద్ వసీమ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మొహ్మద్ ముస్తఫా, కొడంగల్ పట్టణ కన్వీనర్ మొహ్మద్ రఫీ, దౌల్తాబాద్ మండల కన్వీనర్ అయూబఏ పాష, కొడంగల్ మండల కన్వీనర్ మొహ్మద్ హకీమ్, కార్యవర్గ సభ్యులు మొహ్మద్ ఫర్హాద్ హుసేన్ పాల్గొన్నారు.

# ఇంటింటికి మద్యం పాలసీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## : సీపీఐ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్ కుమార్



**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 31):** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న ఇంటింటికి మద్యం పాలసీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మ పాలసీ చట్ట సవరణతో పాటు ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్‌లకు రూ.2 లక్షలద్యానికి బానిసై ఇప్పటికే ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నం అవుతుంటే మద్యం పాలసీతో ఆదాయాన్ని దండుకునేందుకు ప్రయత్నించడం సరైంది కాదన్నారు. మద్యాన్ని నివారించాల్సిన ప్రభుత్వాలు గ్రామాల్లో మద్యం దుకాణాలను ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చాక మద్యాన్ని నిషేధిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మద్యయి ఉంటే రూ.3 లక్షలకు పెంచడం తగదన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

# కలెక్టర్ దొర మాకు ఇల్లు మంజూరు చేయండి

## – కలెక్టర్‌కు వినతి పత్రం అందచేసిన బ్యాగరి యాదప్ప



వికారాబాద్‌లో జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేయడానికి వచ్చిన యాదప్ప

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 31):**

కలెక్టర్ దొర నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలంటు పెద్దేముల్ గ్రామానికి చెందిన బ్యాగరి యాదప్ప గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంకు బ్యాగరి యాదప్ప తన కుమారుడు వెంకటేష్‌తో కలసి వెళ్లి వారి పరిస్థితిని , ఇబ్బందులను వివరించారు.

2001 సంవత్సరంలో పెద్దేముల్ మండల కేంద్రంలోని పాడుబడిన ఇరిగేషన్ కార్యాలయ భవనంలో లభించిన డిటోనేటర్ పేలి రెండు కండ్లు పోయాయన్నారు.మాకు ఇల్లు లేదని, గతంలో ఇట్లు మంజూరైన ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఇల్లు నిర్మించుకోలేమని తెలియచేశారు.ఆయిన అప్పట్లో తమ పేర ఇంటి బిల్లులు తీసుకున్నారని వాపోయాడు.

ప్రస్తుతం ఉండటానికి గూడు కూడ సక్రమంగా లేదని, కనీసం ఇందిరమ్మ ఇండ్లలో నైన ఇల్లు మంజూరు చేయాలని కోరాడు. తమకు ఇల్లు కావాలని అడగితే తమకు ఇల్లు మంజూరు చేయడం లేదన్నారు.గతంలో ఇల్లు మంజురై కొంత మేర బిల్లు కూడ చెల్లించినందున అధికారులు ఆయన దరఖాస్తును రిజక్టు చేశారు.తమకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తే కట్టుకుంటానని లబ్ధిదారులు యాదప్ప తెలియచేశాడు.

# దేవుడిపై ఒట్టు తిన్నరాజశేఖర్ రెడ్డి మీ మర్మమేంటి

▶▶ వైష్ణోయ్ గ్రూప్ సంస్థ మీ బంధువులదే కదా... ▶▶ మీ కుటుంబ విషయాలను అడ్డుపెట్టుకొని మామిడిపల్లి అభివృద్ధికి అడ్డు పడకండి

▶▶ మీ ప్రవర్తన మార్చుకుని గ్రామ అభివృద్ధికి సహకరించండి ▶▶ మీకు అంతగా గ్రామం మీద ప్రేమ ఉంటే గతంలో భూములు

కోల్పోయిన రైతులకు అండగా నిలవండిమాజీ కార్పొరేటర్లు చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 31):మామిడిపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఒట్టు తిన్న మద్ది రాజశేఖర్ రెడ్డి వైష్ణోయ్ గ్రూప్ సంస్థపై పదేపదే అధికారులకు ఫిర్యాదు చేయడంలో మీ మర్మమేంటని మామిడిపల్లి మాజీ కార్పొరేటర్లు చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్ లు ప్రశ్నించారు. మామిడిపల్లి భూములు కబ్జాలకు గురైందని పదేపదే అధికారులకు ఫిర్యాదు చేస్తున్న రాజశేఖర్ రెడ్డి గ్రామంలోని రైతులు గతంలో భూములు కోల్పోయారని వారికి అండగా నిలవాలని కోరారు.వైష్ణోయ్ గ్రూప్ సంస్థ మీ బంధువులదే కదా... వారితో కూర్చొని మాట్లాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు శివకుమార్, పవన్ యాదవ్ లు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. మామిడిపల్లి గ్రామంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయనీ మద్ది రాజశేఖర్ రెడ్డి గత మూడు నెలల నుంచి ప్రెస్టేజ్ వెంచర్, వైష్ణోయ్ గ్రూప్ డైరెక్టర్ ఎడ్ల కృష్ణారెడ్డి పై ఆరోపణలు చేస్తూ, పదేపదే అధికారులకు ఫిర్యాదులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.వైష్ణోయ్ గ్రూప్ సంస్థ భూములు మీ బంధువులకు చెందినవి కదా వారిని కూర్చోబెట్టి మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకోవాలని గ్రామ ఉనికిని దెబ్బతీయొద్దని సూచిస్తే, దానికి రాజశేఖర్ రెడ్డి మమ్మల్ని విమర్శిస్తూ ఎడ్ల కృష్ణారెడ్డికి వకల్త పుచ్చుకొని మాట్లాడుతున్నారా అని విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మద్ది రాజశేఖర్ రెడ్డి ఎక్కడ డబ్బులు తీసుకోలేదని, బ్లాక్మెయిలింగ్ చేయలేదని మంగళవారం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రమాణం చేసి సత్య హరిశ్చంద్రుడిలా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. కబ్జాలపై రాజశేఖర్ రెడ్డి కి అంతా మక్కువ ఉంటే బాలాపూర్ ప్రాంతంలో, మీర్పేట్ ప్రాంతంలో కబ్జాలు గురైన భూముల విషయంలో ఎందుకు జోక్యం చేసుకోరని ప్రశ్నించారు. జల్ పల్లి చెరువు సగం కబ్జాకు గురైందని వాటిపై ఎందుకు మాట్లాడాలని అన్నారు.అంతేకాకుండా మామిడిపల్లి గ్రామం సర్వేనెంబర్ 99/1 లో గతంలో భూములు కోల్పోయిన గ్రామానికి చెందిన రైతులు ఎంతోమంది ఉన్నారని మరి వారి గురించి రాజశేఖర్ రెడ్డికి చిత్తశుద్ధి లేదా అని ఆరోపించారు. మంగళవారం మీరు చేసిన ప్రమాణం వెనుక మతలబు ఏంటో అర్థం కాని పరిస్థితి గ్రామంలోని ఉన్న ప్రతి ఒక్కరినీ ఆలోచనలో పడవేసిందన్నారు. చేసిన ఆరోపణలకు మీరు నిరూపించుకోవాలి తప్ప దేవుడిపై ప్రమాణం చేయడమేంటని అన్నారు. దేవుడిపై ప్రమాణం చేసే సమయంలో మీ కార్యకర్తలు గ్రామంలో ఉన్నారు, వారిని ఎందుకు పిలువలేదు, గ్రామానికి చెందిన కార్పొరేటర్లము ఇక్కడే ఉన్నాము మరి మాకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు, అసలు దేవుడిపై ప్రమాణం చేయమని మీకు మేము ఎక్కడ చెప్పలేదు, దేవుడిపై ఒట్టు తిని మీ భార్య పిల్లలను నాశనం కావాలని మీరే కోరుకోవడం, మీలాంటి రాజకీయ నాయకుడిని ఎక్కడ చూడలేదన్నారు. ఒట్టు తిన్నంత మాత్రాన సత్యం అసత్యం అవుతుందా,మీ ఒట్టు గట్టున పెట్టి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.మీపై మీ రాజకీయ వ్యక్తిగతంపై మాకు ఎలాంటి చెడు ఆలోచనలు లేవని అన్నారు. ముఖ్యంగా మీ బిజెపి అంటే మాకు కూడా మక్కువేనని ధర్మానికి మేము కట్టుబడి ఉన్నామని అన్నారు. బిజెపిలో ఎంతోమంది మంచి నాయకులు, కార్యకర్తలు ఉన్నారని అన్నారు. గతంలో గ్రామ అభివృద్ధిని స్వర్గీయ శంకర్ గౌడ్ చేశారని, తర్వాత ఆయన కుమారుడు వేణు గౌడ్ గ్రామ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుతం గత ఐదు సంవత్సరాల నుండి కార్పొరేటర్లుగా మా బాధ్యతగా విధులు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. గ్రామంలో ప్రతి కులానికి చెందిన ప్రజలు నివసిస్తున్నారని ఇక్కడ అనేక కట్టుబాట్లు ఉంటాయన్నారు. వాటిని గౌరవించాలని, గ్రామంలో జరిగే ప్రతి పండుగకు వారికి అండగా ఉంటున్నామన్నారు. అందుకుగాను వైష్ణోయ్ గ్రూప్ డైరెక్టర్ ఎడ్ల కృష్ణారెడ్డి మాకు అనేక విధాలుగా సహకారం అందిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేశారన్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి ఎడ్ల కృష్ణారెడ్డి 30 లక్షల రూపాయలు సహాయం అందించారన్నారు. గ్రామంలోని ప్రతి ఆలయానికి సహాయ సహకారాలు కృష్ణారెడ్డి అందించారని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో జరిగిన ప్రతి ఒక్క అభివృద్ధి పనులలో ఎడ్ల కృష్ణారెడ్డి పాత్ర కీలకమన్నారు. గతంలో చిన్న గ్రామమైన మామిడిపల్లి గ్రామాన్ని హైదరాబాద్ సిటీతో పోటీ పడేలా అభివృద్ధి చేసిన ఘనత ఎడ్ల కృష్ణారెడ్డిదన్నారు. అలాంటి ఎడ్ల కృష్ణారెడ్డిపై ఆరోపణలు చేస్తూ, గ్రామ ఉనికిని దెబ్బతీస్తున్నారనీ రాజశేఖర్ రెడ్డిని విమర్శించారు. మీరు చేసే ఆరోపణలవల్ల గ్రామంలో ఉన్న చిన్న చిన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గ్రామాన్ని నమ్ముకున్న ఎంతోమంది రోడ్డున పడే ప్రమాదం పొంచి ఉందన్నారు. వైష్ణోయ్ గ్రూప్ సంస్థపై ఆరోపణలు చేస్తూ, అటు మహిళ అధికారులను సైతం మీరు కించపరుస్తున్నారన్నారు. దయచేసి రాజశేఖర్ రెడ్డి మీరు ఇలాంటి ఆరోపణలు మానుకొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

## ఆలయ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి : కెపి.వివేకానంద్



దుండిగల్ మేజర్ న్యూస్ : దేవాలయం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు ఆలయ సమగ్ర అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటి పరిధి బౌరంపేట్ బంగారు మైసమ్మ దేవాలయం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు

### కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాలనీలలో నెలకొన్న రోడ్డు, డ్రైనేజీ సమస్యల పరిష్కా రానికి సత్వర చర్యలు తీసుకుంటానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ హామీనిచ్చారు. గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎం డీసీ, అనంత సరస్వతి నగర్ కాలనీలలో ఆయన, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలిసి కాలనీలో నెలకున్న సమస్యలను అడిగి తెలు సుకున్నారు. సెంటర్ డ్రైనేజీ సిస్టమ్ కావా లని, పెండింగ్ లో ఉన్న రోడ్డు పూర్తి చేయాల ని ఈ సందర్భంగా కాలనీ వాసులు కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ఆయా పనులు త్వర గా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాల ని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఏ ఈ దివ్యజ్యోతి, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజస్విని, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీ కాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు, ఉమేష్ సింగ్, కాలనీవాసులు సిక్కా ప్రభాకర్ గౌడ్, ఆర్.యాదగిరి, సత్తయ్య గౌడ్, ఇంద్ర సేనా రెడ్డి,ఐనర్ కుమార్, హరీష్, ఓరుగంటి రమేష్, పి. మల్లేష్ ,వై వీ సుబ్రహ్మణ్యం, రవీం ద్రనాథ్ రెడ్డి,మల్లికార్జున రాజు,వెంకటరత్నం, రాధ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసేలా మీనాక్షి నటరాజన్ క్షేత్రస్థాయి పర్యటన దేప భాస్కర్ రెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 31):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసేలా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిమీనాక్షి నటరాజన్ క్షేత్రస్థాయి పర్యటన చేపడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను పార్టీ కార్యకర్తలతో కలిసి పూలే బొకే అందించి, మీనాక్షి నటరాజన్ క్షేత్రస్థాయిలో ప్రజల చెంతకు వెళ్లాలని అయినను కోరారు. రాష్ట్రంలోని రోజుకు అసెంబ్లీ నియోజకవర్గం చొప్పున టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాదయాత్రను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రతిరోజు ఉదయాన్నే శ్రమదానం చేయడం, స్థానిక పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం, అనంతరం పాదయాత్ర ప్రారంభించి రోజుకు పది కిలోమీటర్లు పాదయాత్ర చేసేలా షెడ్యూల్ రూపొందించారన్నారు. పది కిలోమీటర్ల పరిధిలో వచ్చే గ్రామాల్లోని ప్రజలతో మీనాక్షి నటరాజన్ మాట్లాడతారని అన్నారు. తద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు అమలుపై స్థితిగతుల వివరాలను ఆమె దృష్టికి వస్తాయన్నారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం సి మార్కెట్ కమిటీ చైర్మన్, శివగళ్ల యాదయ్య, బొక్క భూపాల్ రెడ్డి, రఘుపతి, పందుల వెంకటేశ్వర్లు, నరసింహ చారి, లాజర్, పందు నాయక్, మహేష్, శ్రీధర్, సమత తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో గురువారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో600 మంది రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి కార్పొరేటర్ ఎం. నర్సింహా యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివో యూనియన్ జిల్లా నేతలు కురాడి శ్రీనివాస్,కె.ఆర్.రాజ్‌కుమార్,వైదిక్,ముఖీమ్, శివకుమార్‌తోపాటు ఏపిఆర్‌ఓ ,మహ్మద్ వహీద్,మిత్రులు కామ్‌రాన్,ఉస్మాన్‌అలీ ,మహ్మద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ నిర్మాణం

- ధర్జగా 100 ఫీట్ల రోడ్డు కబ్జా
- మున్సిపల్ నుండి నోటీసులు ఇచ్చినా లెక్కచేయని వైనం
- ప్రత్యేక అధికారి పాలనలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణం



అక్రమంగా కొనసాగుతున్న నిర్మాణం.

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 31)**: వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఓ అక్రమ నిర్మాణం ఆగడం లేదు. 100 ఫీట్ల ప్రధాన రోడ్డును కబ్జా చేసి నిర్మాణాలు కొనసాగడంతో స్థానికుల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వికారాబాద్ నుండి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రోడ్డు బ్రిడ్జి దగ్గర ఉన్న చౌదరి కాలనీలో ఓ నిర్మాణం కొనసాగుతుంది. ఈ భవన నిర్మాణం ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా నిర్మిస్తున్నారు. 100 ఫీట్ల రోడ్డు పక్కన నిర్మాణాలు చేయాలంటే ఖచ్చితంగా ఆ రోడ్డు మద్యనుండి 50 ఫీట్లు రోడ్డుకు వదిలే సి నిర్మాణాలు చేయాల్సి ఉంటుంది. కాని ఓ అక్రమార్కుడు 100 ఫీట్ల రోడ్డు వైపు ఎలాంటి స్థలం వదల కుండా అక్రమంగా రోడ్డును కబ్జా చేసి నిర్మాణాలు చేయడంతో స్థానికులు మండిపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై గత వారం రోజుల క్రితం పలు పత్రికల్లో కథనాలు రావడంతో మున్సిపల్ అధికారులు స్పందిచారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం కొనసాగుతుందని వెంటనే నిర్మాణాన్ని నిలిపివేయాలని నోటీసులు కూడా ఇచ్చారు. కాని ఇచ్చిన నోటీసులను లెక్కచేయకుండా ధర్జగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణం ద్వారా మున్ముందు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ప్రయాణికులు తెలుపుతున్నారు. ఇలా రోడ్లపై నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులో రోడ్డు వైడింగ్ చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉంటాయని తెలుపుతున్నారు. ఒక్క అక్రమ నిర్మాణదారుడి వల్ల వేలాది మంది ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. అయితే మున్సిపల్ ప్రత్యేక అధికారి పాలనలో అక్రమ నిర్మాణాలు జరగడం ఆశ్చర్యానికి గురవుతుందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి సుధీర్ స్పందించి అక్రమ నిర్మాణంపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నిరహార దీక్ష వాల్ పోస్టర్ విడుదల



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 31)**:

బీసీ బిల్లు సాదించడంలో తెలంగాణజాతగృతి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కవితి ఎదురుఇంచడం కోసం బిల్లు పాస్ చేసేందకు72 గంటల నిరహార దీక్ష ఆగస్టు 4,5,6 తేదీల్లో హైదరాబాద్‌లో దీక్ష చేయడం జరుగుతుందని యునైటెడ్ పులే ఫ్రంట్ కో కన్వినర్, తెలంగాణ జాగృతి జిల్లా కన్వినర్ కుమ్మరి శ్రీనివాస్‌లు తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్టు హౌస్‌లో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీసీ బిల్లు ప్రవేశపెట్టేందుకు చేపట్టిన దీక్షకార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

# డిప్యూటీ తహసిల్దార్ అనిల్ బాబుకు సన్మానం

**దోమ, మేజర్ న్యూస్ (జులై 31)**:

ప్రాథమిక పాఠశాల ఐనాపూర్‌కు కంప్యూటర్ ఆధారిత బోధన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన కొరకు అవసరము అగు హెడ్ ఫోన్స్‌ను ఐనాపూర్ గ్రామ వాస్తవ్యు లైన డిప్యూటీ తహసిల్దార్ శ్రీ అనిల్ బాబు తన వంతు సహకారంగా 10 హెడ్ ఫోన్స్ లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో బడుగు బలహీన వర్గాల పిల్లలకు కంప్యూటర్ ఆధారిత బోధన చాలా ఉపయోగపడుతుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఈ వెంకట్ పాల్గొని ఇచ్చిన హెడ్ ఫోన్లతో ఉపాధ్యాయులు సక్రమంగా కంప్యూటర్ ఆధారిత బోధన చేయాలని, పాఠశాలకు మిగతా వసతులు కల్పించుటకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట ఏజెన్సీలకు మంచి రుచికరమైన భోజనాన్ని మెనూ ప్రకారం అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత ప్రధానోపాధ్యాయులు విమేగ్య, బాబుచంద్ పాఠశాల చైర్పర్సన్ దస్తమ్మ ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, ముజీబ్, ఫరాహత్ బేగం విద్యార్థులు తదితరులు పాల్గొని దాతను సన్మానించారు.



హెడ్ ఫోన్స్ ను విద్యార్థులకు అందజేస్తున్న డిప్యూటీ తహసిల్దార్ అనిల్ బాబు



దాతను అనిల్ బాబును సన్మానిస్తున్న మండల విద్యాధికారి వెంకట్, పాఠశాల ఉపాధ్యాయులు

## ఘట్‌కేసర్ నూతన సిఐ బాలస్వామిని కలిసిన మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 31)**:

ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన బాలస్వామిని గురువారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు మెంబర్ సగ్గు అనిత శ్రీనివాస్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ తదితరులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సింగ్ రావు, ఆంజనేయులు, శశిధర్, నాగభూషణం, సత్యనారాయణ, రవీందర్, గోపాల్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కట్టుబడాలి : బక్కి వెంకటయ్య

## నాగారంలోని ప్రియదర్శిని కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం



**కీసర, మేజర్ న్యూస్ (జులై,31)**: ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి హక్కు గౌరవించబడాలని, మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులుగా ఉండాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం నాగారం మున్సిపల్ పరిధిలోని ప్రియదర్శిని కాలనీలో జరిగిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు."ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగిన అన్యాయాలకు చట్టం రూపంలో సమాధానం లభ్యమైంది. ఇప్పుడు అవసరం చట్టాలపై అవగాహన పెంపుదల. మన హక్కుల పరిరక్షణ కోసం చైతన్యంతో ముందడుగు వేయాలి" అని ఆయన స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా డీసీపీ పద్మజ మాట్లాడుతూ – "సమాజంలో అన్ని వర్గాలకు సమాన స్థానం కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పం. పోలీసు వ్యవస్థ హక్కుల పరిరక్షణకు భద్రతా గోడలుగా నిలుస్తోంది" అని పేర్కొన్నారు.ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ %–% "ప్రతి అధికారికి చట్టబద్ధమైన విధుల్లో సమానత్వ విలువల పట్ల అవగాహన ఉండాలి. ప్రజల సమస్యలు వినే సంస్కృతి పెరిగితేనే హక్కులు ఫలిస్తాయి" అని అన్నారు.
ఈ సమావేశంలో డివీసీ సభ్యుడు బోత్ల వెంకటేశ్వర్లు, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్, మోహన్ రెడ్డి, అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకట్ రెడ్డి,కీసర సిఐ ఆంజనేయులు, ఎస్సై నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్ అశ్విన్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సమానత్వ ప్రతిజ్ఞ, మహిళలకు ప్రశంసా పత్రాల పంపిణీ నిర్వహించారు.

